ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 05.02.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గ్రూప్-1 అభ్యర్థులకు సంబంధించి గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ రోజు రద్దు చేసింది.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

3. గడచిన 12 సంవత్సరాలుగా రాష్ట్రంలోని పట్టణాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది.

4. తెలంగాణలో భూ సేకరణలో జాప్యం జరగడం వల్ల నాలుగు రైల్వే ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్ సభలో వెల్లడించారు.

---------------------------

**హైకోర్టు తీర్పు**

గ్రూప్-1 అభ్యర్థులకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పును వెలువరించింది. గతంలో గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను, మెరిట్ లిస్టును రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. గ్రూప్-1 ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, అక్రమాలు జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న 563 మంది అభ్యర్థుల ఉద్యోగాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. సింగిల్ బెంచ్ ఆదేశాల వల్ల తమ భవిష్యత్తు ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులు, హైకోర్టు తాజా నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పీటీసీ – హైదరాబాద్**

---------------------------

**కరీంనగర్ రేవంత్ టూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజవర్గంలో పర్యటిస్తున్నారు. మరిన్ని వివరాలు మా కరస్పాండెంట్ హనుమాండ్ల సంపత్ కుమార్ అందిస్తారు.

**వాయిస్ కాస్ట్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి బయలుదేరి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ చేరుకుంటారు. రామడుగు మండలం వెదిరలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్, గంగాధరలో డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేసి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సభ ముగిసిన వెంటనే హైదరాబాద్ కు తిరిగి వెళ్తారు.

**పీటీసీ, కరీంనగర్**

-----------------------------

**ప్రెజెంటేషన్**

హైదరాబాద్ ముషీరాబాద్ లో హాల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహిస్తున్నారు. 'సేవ్ తెలంగాణ- ఓట్ ఫర్ బీజేపీ' నినాదంతో పట్టణ తెలంగాణ వెనుకబాటుపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... రాష్ట్రంలోని మున్సిపాలిటీలపై 3వేల 600 కోట్ల రూపాయల అప్పు ఉందని, కాంగ్రెస్ పాలకులు ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో ప్రజల్ని మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**పీటీసీ – హైదరాబాద్**

------------------------------

**అశ్విని**

తెలంగాణలో ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణలో జాప్యం జరుగుతోందని, దానివల్ల నాలుగు ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు నిన్న సమాధానమిచ్చారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల కోసం 2వేల 343 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 1,580 హెక్టార్లే సేకరించారని మంత్రి చెప్పారు.

**డెస్క్**

--------------------------

**మంత్రి సీతక్క**

15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినందుకు మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తొలి విడతగా 259 కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తికావడం పంచాయతీ రాజ్ శాఖ అధికారుల సంప్రదింపులతో నిధుల విడుదల అయ్యాయని, మిగతా పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

**పీటీసీ - ములుగు**

-------------------------

**వికలాంగులు**

రాష్ట్రంలోని వికలాంగులకు ఉచితంగా వివిధ పరికరాలు అందజేయనున్నట్లు తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. బ్యాటరీ వీల్‌చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, హైబ్రిడ్ వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, 5G స్మార్ట్‌ఫోన్లు వంటి పరికరాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అర్హులు ఈనెల 10వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

**జీఎస్**

------------------------------

**భారత్ టాక్సీ**

సహకారం ద్వారా ప్రజలను ఒకచోట చేర్చడానికి, పెద్ద ప్రారంభానికి చిన్న మొత్తాలను సమీకరించడానికి భారత్ టాక్సీ ఒక వేదికగా ఉపయోగపడుతుందని హోంమంత్రి అమిత్ షా అన్నారు. 'భారత్ టాక్సీ' ద్వారా ప్రజలు ఎక్కువ లాభం పొందగలుగుతారని, గౌరవంగా దాని యజమానులుగా కూడా మారతారని అమిత్ షా సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. టాక్సీ డ్రైవర్లకు ఇది ఒక ముఖ్యమైన రోజు అని పేర్కొంటూ, సహకార రంగంలో మొట్టమొదటి టాక్సీ సేవ అయిన 'భారత్ టాక్సీ' ప్రారంభోత్సవం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుందని మంత్రి తెలియజేశారు

**ఎస్ఎస్డీ**

----------------------------

**నితిస్ నబీస్**

తెలంగాణలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు అధికారం కోసం కాదని, తెలంగాణ భవిష్యత్తు కోసమేనని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా అన్నారు. తెలంగాణలో దుష్టపాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ లో నిన్న నిర్వహించిన ‘విజయ సంకల్ప సమ్మేళనం’లో ఆయన కీలకోపన్యాసం చేశారు. సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు ఆనాడు విముక్తి కలిగిందని నితిన్ గుర్తు చేశారు. మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుండగా..రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తోందన్నారు.

**పీటీసీ - మహబూబ్ నగర్**

----------------------------

**వివరాలు**

రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థుల సమాచారాన్ని కులాల వారీగా అందించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ అధికారులను కోరారు. కమిషన్ కార్యాలయంలో నిన్న పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, ఇంటర్మీడియట్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఉన్నత విద్య మండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ కె.నాగార్జునరెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు.

**డెస్క్**

------------------------------

**సదస్సు**

ఎన్నికల కమిషన్ ఈనెల 24వ తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల జాతీయ సదస్సును నిర్వహించనుంది. ఈ సదస్సు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఈ సదస్సులో పాల్గొంటారు. సుమారు 25 సంవత్సరాల తర్వాత ఈ జాతీయ SEC సదస్సు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సదస్సు చివరిసారిగా 1999లో జరిగింది. ఈ సదస్సుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఆయనతో పాటు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సాంధు, డాక్టర్ వివేక్ జోషి ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. భారత ఎన్నికల సంఘానికి చెందిన 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు కూడా ఈ సదస్సుకు హాజరవుతారు.

**జీఎస్**

--------------------------

**వీహెచ్**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ హనుమంతరావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**పీటీసీ - నాగర్‌కర్నూల్**

-------------------------

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

అభివృద్ధిని కోరుకునేవారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ఈరోజు వనపర్తి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ..

**బైట్ - మేఘారెడ్డి**

**పీటీసీ – వనపర్తి**

------------------------

**బీజేపీ ఆత్మీయ సమ్మేళనం**

పదేళ్ల BRS పాలనలో, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ..

**బైట్ బద్దం మహిపాల్ రెడ్డి**

**పీటీసీ – ఖమ్మం**

--------------------------

**వేసవి త్రాగునీరు**

వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో తాగునీటి వనరుల స్థితిగతులను సమగ్రంగా సమీక్షించి, బోర్‌వెల్‌లు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.

**పీటీసీ - వరంగల్**

-----------------------------

**విద్యార్థులకు ల్యాప్ టాప్ ల అందజేత**

ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూరు మండలంలోని రాసిమెట్ట ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మాట్, జి సి డి ఓ శకుంతలతో కలిసి లాప్ టాప్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక కాలంలో కంప్యూటర్ విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

**ఆసిఫాబాద్ - పిటిసి**

-------------------------

**పీఎం శ్రీ పాఠశాలలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ బూట్ క్యాంప్" ను నిర్వహిస్తున్నారు. పాల్వంచలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించేలా ఉపాధ్యాయులకు శిక్షణ అందించనున్నారు.

**PTC-B. KGM**

-------------------------

**చెక్ పోస్టులు తనిఖీ**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎన్నికల సాధారణ పర్యవేక్షకుడు అలోక్ కుమార్ నిన్న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమావేశం నిర్వహించారు.

**ఆసిఫాబాద్ - పిటిసి**

------------------------------